నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం, మార్చి 29 2025 పేజీలు 8
గుంటూరు పల్నాడు


## టెన్త్ ఇన్విజిలేటర్ కు పాము కాటు



**పల్నాడు జిల్లా, క్రైమ్ న్యూస్:** పదో తరగతి పరీక్షలు జరుగు తున్న నేపథ్యంలో చిలకలూరిపేట పట్టణంలోని పోలిరెడ్డి పాలెం లో ఉన్న వేద స్కూల్లోకి కోమటినేని వారి పాలెం ప్రభుత్వ పాఠశాలలో హెడ్మాస్టర్గా విధులు నిర్వహిస్తున్న గంటశాల కరిముల్లా అనే వ్యక్తి వేద స్కూల్ కి డ్యూటీ నిమిత్తం డిపార్ట్మెంట్లు ఆఫీసర్గా వచ్చినారు ఈ సందర్భంగా కరిముల్లా క్లాసు రూమ్లోకి బెంచీలపై విద్యార్థుల యొక్క హాల్ టికెట్స్ నెంబర్ చెక్ చేస్తూ ఉండగా పాము కాటు వేసింది వెంటనే అక్కడ సిబ్బంది కరీముల్లాను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం కరిముల్లా ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని కంగారు పడాల్సిన అవసరం లేదని కరిముల్లా మీడియాకి తెలియజేసినారు

## 90 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ ఎస్పీ డి. సూర్య శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం దాడి చేసి రేషన్ బియ్యం పట్టుకున్నారు. పర్చూరు మండల సివిల్ సప్లై అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి వేకువ జామున పర్చూరు మండల కేంద్రంలో వాహన తనిఖీలు రేషన్ బియ్యంతో వెళ్తున్న వాహనాన్ని కనుగొన్నారు. కారంచేడు మండలం స్వర్ణ గ్రామం నుండి చిలకలూరిపేటకు పిడిఎస్ బియ్యం లోడు తో వెళుతున్న అశోక్ లేలాండ్ (బడా దోస్త్) వాహనాన్ని ఆపి తనిఖీ చేసి దానిలో రేషన్ బియ్యం ముద్ర కలిగివున్న పిడిఎస్ రైస్ 90 గన్ని బస్తాలు గుర్తించి వాహన డ్రైవర్ దున్న కోటేశ్వరరావు మ ట్రాన్స్పోర్ట్ చేయుచున్న వ్యక్తి గనిపిశెట్టి రాజేష్ ఇరువురు నూతలపాడు గ్రామం, పర్చూరు మండలం కి చెందిన వారు ను విచారించగా వారు స్వర్ణ గ్రామం నుండి గ్రంధి రాజశేఖర్ సహకారంతో 90 బస్తాలు పిడిఎస్ బియ్యం ను లోడ్లో. తలచినట్టు చెప్పారు., సదరు బియ్యం బస్తాలను చిలకలూరిపేట కి తోలుతున్నట్లు చెప్పారు.కావున 90 బస్తాల పిడిఎస్ బియ్యం 4500 కేజీలు విలువ 1,93,950/లు ఉంటుంది చెప్పారు., రవాణా చేయుచున్న వాహనం ను సీజ్ చేసి .దున్న కోటేశ్వరరావు. గనిపిశెట్టి రాజేష్గ్రంధి రాజశేఖర్ వాహనం యజమాని దున్నా శామ్యూల్ పై పర్చూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.. ఈ తనిఖీ లలో జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కె. చంద్ర శేఖర్ , సిబ్బంది, సివిల్ సప్లై అధికారులు సుధీర్ కుమార్, కిషోర్ స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు సీఎం వెలగపూడి రాక

▶▶ పి -4 విధానం ప్రారంభం ▶▶ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తుళ్ళూరు మండలం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో మార్చి 30 వ తేది పీ-4 విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ , ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,

మిగతా 3లో





## గుంటూరు పశ్చిమను మోడరంగా తీర్చిదిద్దుతాం

▶▶ ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గమును మోడరన్ ప్రాంతంగా తయారుచేయటమే తన లక్ష్యమని ఇందులో భాగంగా ప్రజలకు అయిసరమయిన సౌకర్యాలను కల్పిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు శంకర్ విలాస్ బ్రిడ్జి పనులు ప్రారంభమయిన నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్, నైట్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు కోసం అరండల్ పేట 4వ లైన్ మరియు పిచ్చుకల గుంట ప్రాంతాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి, కమిషనర్ పులి శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా

మిగతా 3లో

## క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం

▶▶ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు,మేజర్ న్యూస్**

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో టిడిపి నాయకుడు "తిరివీది హరికృష్ణ" అధ్వర్యంలో ఏర్పాటు చేసిన టి-20 నాక్ అవుట్ టోర్నమెంట్ సీజన్ - 2 ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ ఒత్తిడి జీవితంలో ప్రతి ఒక్కరు సతమతం అవుతున్నారని, వారంలో ఒక రోజు ఖచ్చితంగా క్రీడలకు కేటాయిస్తే మానసిక ఉల్లాసంతో పాటు మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లి అనిల్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ రాజా,కొండబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

▶▶ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోండి ▶▶ డి ఐ ఈ పి. సి సమావేశంలో కలెక్టర్ ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో పరిశ్రమలు, సర్వీస్ రంగానికి 2025-26 జీవీవీఏ గ్రోత్ కు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఔత్సహిక పారిశ్రామిక వేత్తలతో పరిశ్రమలను ఏర్పాటు చేసేలా పరిశ్రమలు, అనుబంధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధ్యక్షతన జిల్లా ఇండస్ట్రీయల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ( డీఐఈపీసీ) సమావేశం జరిగింది. సమావేశంలో అజెండాకు సంబంధించి చర్చించిన అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో 2025 - 26 సంవత్సరానికి జీడీవీఏ పరిశ్రమల రంగానికి 21.29 శాతం, సర్వీస్ రంగానికి 16.01 శాతం లక్ష్యాలను నిర్దేశించటం జరిగిందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా జిల్లాలో అవసరాలకు అనుగుణంగా డిమాండ్ ఉన్న పరిశ్రమలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసేలా అధికారులు పూర్తి స్థాయిలో అవగా హన కల్పించి ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో అగ్రి ప్రోససింగ్, ఫుడ్ ప్రోససింగ్ పరిశ్రమలకు అవకాశం ఉన్నందున పీఎంఎఫ్ఎంఏ ద్వారా మండలానికి ఐదు ప్రోససింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎస్ ఎం ఈ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ద్వారా



మిగతా 3లో

## సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శోభారాణి



సత్తెనపల్లి మేజర్ న్యూస్: మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా కోమటినేని శోభారాణి పేరును తెలుగుదేశం పార్టీ అదిష్టానం ప్రకటించినట్లు స్థానిక టీడీపీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుకి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ కి, బిజెపి అధ్యక్షురాలు పరందేశ్వరికి, మాజీ మంత్రి సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణకు, సహకరించిన టీడీపీ నాయకులకు శోభారాణి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలుపుకున్నారు. అదేవిధంగా సహకరించిన మాజీ మార్కెట్ యార్డు కమిటీ సభ్యులకు, మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సత్తెనపల్లి పట్టణంలోని పలువురు ప్రముఖులు నూతనంగా మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా ఎంపికైన శోభారాణికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలు సమస్యల కోసం నన్నే సంప్రదించండి - కన్నా

ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాజీ మంత్రి, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమస్యలు పై కన్నా స్పందిస్తూ తహసీల్దార్ తో నేను మాట్లాడతానని, సర్వర్ విషయంపై పల్నాడు జిల్లా కలెక్టర్ తో ఓ సారి చర్చిస్తానని తెలిపారు .టీడీపీ కౌన్సిలర్ సదనం సత్యవాణి మాట్లాడుతూ బస్ స్టాండ్ ప్రాంతంలోని ఆర్టీసీ కార్యాలయం ముందు అనధికార కట్టడాలు, పబ్లిక్ స్థలాలను అక్రమంగా ఆక్రమించి కట్టడాలు చేస్తుంటే పట్టణ ప్రణాళిక అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అంతే కాకుండా ఆస్తి పన్ను వేస్తున్నారో లేదా అని అన్నారు. కమిషనర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అధికారులతో కలిసి పర్యవేక్షణ చేస్తానన్నారు.వైస్ చైర్మన్ కోటేశ్వర నాయక్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని కాల్వల్లో పూడిక తీత తీయాలన్నారు. కో ఆప్షన్ మెంబర్ స్వాతి మాట్లాడుతూ మా వార్డ్ లో కాల్వలు అధ్వానంగా ఉన్నాయని తెల్పగా, పట్టణ పరిశుభ్రతపై దృష్టి సారించాలని శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ అధికారులను ఆదేశించారు. వైసీపీ 20వ వార్డ్ కౌన్సిలర్ కూకుట్ల లక్ష్మీ మాట్లాడుతూ పట్టణంలోని 11 వ సచివాలయ అధికారుల తీరు బాగోలేదని, ఇష్టా రాజ్యంగా సెలవులు పెడుతున్నారని, ప్రజలకు సేవలు అందించడంలో విఫల మవుతున్నారని, ఇళ్ళ స్థలాల విషయంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ మీకు ప్రజా సమస్యలపై స్వయంగా నన్ను కలవండి అని ఇళ్ళ స్థలాల విషయం కూడా నేను చూస్తానంటూసచివాలయం సిబ్బందితో గతంలోనే మీటింగ్ ఏర్పాటు చేయమన్నా కదా, తక్షణమే మీటింగ్ ఏర్పాటు చేయాలంటూ, కమిషనర్ ను ఆదేశించారు.వారి మీద ఫిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని నేను వారందరితో సమావేశమవుతానని కౌన్సిల్ లో పేర్కొన్నారు. అజెండాని ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్. మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు శిక్షణ

- బ్యాంకర్లు యూనిట్లు గ్రౌండ్ చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో పీఎం విశ్వకర్మ యోజన లబ్దిదారులకు నిర్దేశించిన కార్యక్రమాలపై శిక్షణను అందించి బ్యాంకర్ల ద్వారా రుణాలు మంజూరు చేయించి యూనిట్లు సక్రమంగా గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధ్యక్షతన పీఎం విశ్వకర్మ యోజన జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో పీఎం విశ్వకర్మ యోజనలో శిక్షణ పూర్తి అయిన 2760 మంది అభ్యర్థులకు స్టైయిఫండ్, టూల్ కిట్ లు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. శిక్షణ సమయంలోనే అభ్యర్ధులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరుకు అవసరమైన డాక్యుమెంట్లపై అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకర్లు తిరస్కరించిన పీఎం విశ్వకర్మ యోజన దరఖాస్తులకు కారణాలను వివరిస్తూ వాటిని పరిష్కరించటానికి ఉన్న అవకాశాలపై




నివేదిక అందించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు ఏ జయలక్ష్మీ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవ రావు, లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్ రెడ్డి, పీఎం విశ్వకర్మ యోజన జిల్లా మేనేజర్ మహేష్, నగరపాలక సంస్థ పీవో రామా రావు, గ్రామ,వార్డు సచివాలయ కో ఆర్డినేటర్ మోహన్ రెడ్డి, డోమైన్ ఎక్స్ పర్ట్స్ పాటిబండ్ల రామకృష్ణ, తులిమెళ్ళ రామకృష్ణ, చరకా కుమార్ గౌడ్, శిక్షణ కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**వినుకొండ మేజర్ న్యూస్**



వినుకొండ నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పెంక్షన్ల పంపిణీ కార్యక్రమం ఏప్రిల్ ఒకటో తారీకు మంగళవారం ఉదయం 6 గంటలకు జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తెలియ జేశారు.

## స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు శిక్షణ



నరసరావుపేట, మేజర్ న్యూస్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పల్నాడు, పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్కాన్ సెంటర్ల నిర్వాహకులు, ప్రసూతి వైద్య నిపుణులకు లింగ నిర్ధారణ చట్టము1994 నిర్వహణ, ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యత, భ్రూణ హత్యలు నివారించుట, మెడికో లీగల్ కేర్ గురించి ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రామును డాక్టర్ బి రవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగినది. సదరు కార్యక్రమంలో నాగమణి, ఏపీపీ గురజాల వారు మెడికో లీగల్ కేర్ విక్టిమ్స్ ఆఫ్ సెక్సువల్ వైలెన్స్ మీద అవగాహన కలిగించారు. కార్యక్రమంలో నీలకంఠేశ్వరరావు, ఎస్ ఓ. కే సాంబశివరావు, డిప్యూటీ డెమో, డిస్ట్రిక్ట్ అప్రాపరేట్ అథారిటీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తండాలలో నవోదయం 2 కార్యక్రమం



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మాచర్ల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలోని ఏ కేటగిరి గ్రామం అయిన "హసనబాద్ తండా మరియు చింతల తండా " గ్రామములలో "గ్రామ సభలు" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమీషనర్, ఎమ్.రవి కుమార్ రెడ్డి, ప్రోహిబిషన్ ఎక్సైజు, గుంటూరు. అసిస్టెంట్ ఎక్సైజు సూపరింటెండెంట్ జి. సూర్య నారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాచర్ల అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సోమల నాయక్ విపి సౌత్ , ఆటవీ శాఖ ఆధికారులు మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మాచర్ల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ వెంకట రమణ , ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు సబ్ ఇన్స్పెక్టర్ ఆడాప్షన్ ఆఫీసర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సెలవు దినములలో పన్ను చెల్లించవచ్చు



**తెనాలి, మేజర్ న్యూస్ –** ఆస్తి పన్ను చెల్లింపుదారులు సెలవు దినములలోనూ పురపాలక సభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద పన్ను చెల్లించవచ్చునని కమీషనర్ బి.శేషన్న తెలిపారు. కమిషనర్ ఛాంబర్లో శుక్రవారం వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీల వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సదరు సమీక్ష సమావేశంలో 30,31 తారీఖుల నందు సెలవు దినం అయిన ప్పటికీ పురపాలక సంఘం నందు నిర్వహించినటువంటి ప్రత్యేక కౌంటర్ల వద్ద ఆస్తి పన్నులు చెల్లింపులు చేయవచ్చునని కమిషనర్ తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం వడ్డీ పై 50 శాతం వరకు రాయితీ ఇవ్వడం జరిగినదన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకుని పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. సమావేశంలో రెవెన్యూ ఆఫీసర్ రాంప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి. రాజేష్ ఖన్నాలు పాల్గొన్నారు.

### టెండర్ల ద్వారా పాటలు పెట్టించి పంచాయతీ ఆదాయాన్ని పెంచాలి

పెదకాకాని మేజర్ న్యూస్:– మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో ఉన్న కళ్యాణ మండపం నకు ఐదున్నర సంవత్సరాలుగా పాటలు పెట్టనందువల్ల గ్రామ పంచాయతీ ఆదాయం సుమారు రూ. 2 కోట్లు నష్టపోయిందని ఎంపీడీవో, ఈవోపీఆర్ డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఆధీనంలో గల కళ్యాణ మండపంలో ఐదున్నర ఏండ్లుగా గ్రామపంచాయతీ అధీనంలో గల కళ్యాణ్ మండపంలో మైక్ అండ్ లైటింగ్, ఫ్లవర్ డెకరేషన్ లకు ఆఫ్సెట్ ధర నిర్ణయించి పాటలు పెట్టకపోవడంతో పంచాయతీకి వచ్చే ఆదాయాన్ని నష్టపోయిందని, ఇకనుంచైనా తంద్రుల ద్వారా పాటలు పెట్టించి పంచాయతీ ఆదాయాన్ని పెంచాలని తెలిపారు.

### పేద ముస్లింలకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మార్వో

**వినుకొండ, మేజర్ న్యూస్–** వినుకొండ పట్టణంలోని ఇందిరానగర్ నూరాని మసీదు నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లింలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసిన వినుకొండ తహసీల్దార్ S.సురేష్ నాయక్.



# రేపు సీఎం వెలగపూడి రాక

(మొదటి పేజీ తరువాయి)

సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చి 30 వ తేది ప్రభుత్వ, ప్రైవేట్ , ప్రజల భాగస్వామ్యంతో పీ-4 విధానాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారన్నారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని , త్రాగునీరు అందుబాటులో వుంచాలని, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పోలీసు శాఖాధికారులు బందోబస్తు ఏర్పాట్లు , ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. నిరంతర విద్యుచ్ఛక్తి సరఫరా జరిగేటట్లు విద్యుత్ శాఖాధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరూ తమకు కేటాయించిన విధులను తప్పకుండా పాటించి గౌరవ ముఖ్యమంత్రి వర్యుల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్డిఓ కె.శ్రీనివాస రావు, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, పీడీ డ్వామా శంకర్ , డిపిఒ నాగసాయి కమార్ , ఆర్ అండ్ బి ఎస్.ఈ కళ్యాణ చక్రవర్తి ,జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, డి యం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , డిసిహెచ్ ఎస్ మయానా మజీదాబి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ, తుళ్ళూరు , గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్లు సుజాత , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమను మోడరంగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

మాధవి మాట్లాడుతూ.. శంకర్ విలాస్ బ్రిడ్జి పనులు ప్రారంభమవుతున్న నేపధ్యంలో ట్రాఫిక్ ను మళ్లించటం కోసం అంతర్గత రోడ్లమీద ఆధారపడాలి. అయితే ట్రాఫిక్ పెరుగుతున్న క్రమంలో రోడ్లను విస్తరించాల్సి ఉండటంతో ఆక్రమణలను తొలగించాల్సి ఉంటుంది. దీని వలన చిరు వ్యాపారస్తులు ఇబ్బంది పడకుండా వారిని వేరే ప్రాంతాలకు తరలించే విధంగా ఆలోచన చేయబోతున్నాము. ట్రాఫిక్ మళ్ళించడం కోసం అరండల్ పేట 4 వ లైను మరియు పిచ్చుకల గుంట ప్రాంతాలను కమిషనర్ గారితో కలిసి పరిశీలించడం జరిగింది.

● ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు వేగంగా అడుగులు

గుంటూరు నగర ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు ఎప్పటి నుండో ఎదురు చూస్తున్న నైట్ ఫుడ్ కోర్ట్ అతి త్వరలో ఏర్పాటు చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నాం. ఇందులో భాగంగా వారం రోజుల క్రితం బ్రాడీపేట 4వ లైన్ ను పరిశీలించాము. అయితే ఆశించిన స్థాయిలో సరిపోదు అన్న భావనతో అరండల్ పేట నాలుగో లైన్ ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. ఎందుకంటే 4వ లైన్ విశాలంగా ఉండటంతో పాటు రైల్వే స్టేషన్ కు మరియు తూర్పు నియోజకవర్గంకు సమీపంలో ఉండటం వలన అన్ని రకాలుగా బాగుంటుంది అనే భావనతో పరిశీలించాము. ఈ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేస్తే నగరంలో ఆహ్లాదకర వాతావరణంతో పాటు, ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలాగా చూడటంతో పాటు, అక్కడ వచ్చే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం.ప్రజల అభిప్రాయం కూడా తీసుకొని ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు చేస్తాము. అదే విధంగా అభివృద్ధిలో భాగంగా తొలగించిన చిరు వ్యాపారస్తులకు ఈ ఫుడ్ కోర్ట్ లో లేదా వెండర్ జోన్ లో స్థానం కల్పించి ఉపాధి కల్పించేలా కృషి చేసి, గుంటూరు నగరాన్ని మోడరన్ నగరంగా తీర్చిదిద్దుతాము.

● గుంటూరు నగర కమిషనర్ మాట్లాడుతూ

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఫుడ్ కోర్టు ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని గట్టి సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు. ఇందులో భాగంగానే బ్రాడీపేట, అరండల్ పేట మరియు పిచ్చుకల గుంటను పరిశీలించాము. దీని వలన స్థానికముగా నివాసం ఉండే ప్రజలకు ఇబ్బంది కలగకుండా స్థానిక ప్రజలతో ఒక సమావేశం నిర్వహించి, వారి సలహాలు, సూచనల మేరకు ఈ విస్తరణ పనులు, ఫుడ్ కోర్టు ఏర్పాటు చేస్తాము.ఈ కార్యక్రమంలో మర్రిపాటి శ్రీనివాస్, కార్పొరేటర్ శ్రీవల్లి, కసుకుర్తి హనుమంతరావు, మునగా గణపతి, హుస్సేన్, శివ జ్యోతి మరియు ఎన్డీయే కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ మేజర్ న్యూస్ - ఈ సందర్భంగా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిష్ట నియమాలతో ఉపవాసం ఉండి, ఎంతో భక్తితో నమాజ్ ఆచరిస్తారని తెలిపారు. అలాగే అల్లాహ్ చల్లని దీవెనలు ఈ నియోజకవర్గానికి ఎల్లప్పుడూ ఉండాలని, మనం చేసే ప్రతి మంచి పనికి ఆ అల్లాహ్ దీవెనలు ఉండి ప్రతి ఒక్కరూ ఆయు-ఆరోగ్యాలతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని ఆ అల్లాహ్ ను ప్రార్థిస్తూ, ముందుగా ముస్లిం సోదర సోదరీమనులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు (రంజాన్ ఈద్-ముబారక్) తెలియజేశారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్న ప్రోత్సహకాల మేరకు బ్యాంకు అధికారులు రుణాలు ద్వారా ఆర్థిక సహాయం సక్రమంగా అందించాలన్నారు. జిల్లాలో రానున్న ఆర్ధిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో 70,000 మందిని, పట్టణ ప్రాంతాల్లో 70,000 మందిని లఖ్ పత్ దీదీలుగా అభివృద్ధి చేసేలా డీఆర్డీఏ, మెప్మా ద్వారా స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి త్రైమాసికా నికి లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అధిగమించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులకు, క్లస్టర్ డవలప్మెంట్ ప్రోగ్రాం కు అవసరమైన స్థలాలను రెవెన్యూ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ వెంటనే సేకరించేలా పరిశ్రమల శాఖల అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. మంగళగిరిలో హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు గుర్తించిన ఎండోమెంట్ స్థలాలు లీజు ద్వారా సత్వరమే కేటాయించేలా సంబంధిత రాష్ట్ర స్థాయి శాఖల అధికారులతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సింగిల్ డెస్క్ లో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సంబంధిత శాఖలు సక్రమంగా వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా నిర్దేశిత సమయంలో సక్రమంగా పరిష్కరించా లన్నారు. జిల్లాలో 32 ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ ఇంట్రస్ట్ సబ్సిడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ పవర్ కాస్ట్ సబ్సిడీకి సంబంధించి రూ. 1,86,61,300 మంజూరు చేస్తూ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆమోదించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు ఏ జయలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, జిల్లా భూగర్భజలవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వందనం, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ బీ హెచ్ మనోరమ, అసిస్టెంట్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి దేవసేన , ఏపీఐఐసీ జీఎం నర్సింగ రావు, ఏపీపీసీబీ ఈఈ నజీమా బేగం, జిల్లా పంచాయితీ అధికారి బీవీఎన్ సాయికుమార్, లీగల్ మెట్రాలజీ డీడీ ఏ షాలేమ్ రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నైపుణ్యాధికారి అధికారి కె సంజీవ రావు, తెనాలి ఆర్డీవో శ్రీధర్, నగరపాలక సంస్థ పీవో రామారావు, దళిత మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల చాంభర్ రీజినల్ హెడ్ జి పరిమణ, ఎస్-ఎస్టీసీఐ రీజినల్ హెడ్ పరిమణ, ఎఫ్ ఏ పీ ఎస్ ఐ ఏ కో ఆర్డినేటర్ అజయ్ కుమార్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జూలకంటి సారథ్యంలో మాచర్లకు మహర్దశ..

- సమగ్రాభివృద్ధి సాధ్యాసాధ్యాలపై సమాలోచనలు..!
- అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్న మాచర్ల
- తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ తో జూలకంటి భేటీ..!

మాచర్ల/వెల్దుర్తి మేజర్ న్యూస్ :

రెండు దశాబ్దాలుగా మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం, మాచర్ల నియోజకవర్గానికి శాసన సభ్యులుగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంతో నియోజకవర్గానికి మహర్ధశ పట్టనున్నది. రానున్న రోజుల్లో నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి వైపు పయనించడానికి వడి వడి అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రమైన మాచర్ల పట్టణం నలుదిశలా అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా ప్రాథమికంగా అవసరమైన మౌళిక వసతులు, సదుపాయాలు, సౌకర్యాలు, ప్రభుత్వరంగ సేవలు, వినోదం, ఆహ్లాదం, క్రీడలు వంటి వాటి వాటిపై స్థానిక శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టి కేంద్రీకరించారు. ప్రజకు మెరుగైన వైద్యసేవలు, ప్రజా సేవలకు ఒకే ప్రాంగణంలో సమగ్ర ప్రభుత్వ కార్యాలయాలు, వినోదం, ఆనందం, ఆరోగ్యం కోసం రెండు ఎకరాల్లో గ్రీన్ గార్డెన్ పార్క్, వాకింగ్ ట్రాక్, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా స్టేడియం వంటి నూతన నిర్మాణాలు చేపట్టేందుకు ఎమ్మెల్యే జూలకంటి సంకల్పించినట్లు తెలుస్తోంది. ఇవన్నీ కార్యరూపం దాల్చే దిశగా.. శుక్రవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషర్ వేణుబాబుతో ఎమ్మెల్యే భేటి అయ్యారు. అభివృద్ధికి సంబంధించిన మౌళిక సదుపాయాల కల్పనకై మాచర్ల గ్రామ కంఠం రెవెన్యూ ల్యాండ్స్ మ్యాప్ ను ఎమ్మెల్యే పరిశీలించారు.

### 5 ఎకరాల్లో 100 పడకల ప్రభుత్వాసుపత్రి

మాచర్ల ప్రభుత్వాసుపత్రిని 100 పడకలుగా ఆధునీకరించేందుకు కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదనలు పంపారు. ఈ మధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామాత్యులు సత్యకుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్థానిక ఆసుపత్రి అప్ గ్రేడ్ కు సంబంధించిన ప్రతిపాదనలను అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాసుపత్రి 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్



కానున్నది. అలా జరగాలంటే అందుకు అవసరమైన భూమి, మౌళిక వసతులపై దృష్టిసారించాల్సి ఉంది. ఇందుకుగానూ కనీసం 5 ఎకరాల భూమి ఆసుపత్రి అప్ గ్రేడ్ కు అవసరం. ఆసుపత్రి నూతన భవనాలకు, మౌళిక వసతులకు సంబంధించి రెవిన్యూ వారి వద్ద అందుబాటులో ఉన్న భూములను ఎమ్మెల్యే సమీక్షించారు. అలానే సాధ్యమైనంత త్వరలో కావాల్సిన ప్రభుత్వ భూమిని సమీకరించి.., నిర్మాణాలు చేపట్టే దిశగా అడుగులు పడాలనే చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కిరణ్ కు ఎమ్మెల్యే సూచించారు.

### 10 ఎకరాల్లో క్రీడా స్టేడియం

రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేసి.., క్రీడాకారులను ప్రోత్సహించాలన్నది ఎన్డీఏ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. ఈ నేపధ్యంలో మాచర్ల పట్టణ శివారులో ఎక్కడైనా 10 ఎకరాల ప్రభుత్వ భూమిని సమీకరించి, స్టేడియం నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులకు సూచించారు. తహశీల్దార్, మున్సిపల్ కమీషనర్ భేటిలో దీనిపై ఎమ్మెల్యే ప్రస్తావించారు. స్థానికంగా పట్టణ ప్రజలకు 2 ఎకరాల్లో పార్క్ నిర్మాణానికి కూడా కావాల్సిన భూమి, మౌళిక వసతుల కోసం అవసమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషన్ వేణుబాబుకు ఎమ్మెల్యే సూచించారు. మాచర్ల నియోజకవర్గ సమగ్రాభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వేస్తున్న అడుగులు చూసి.., భవిష్యత్తులో మాచర్ల రూపురేఖలు మారిపోవడంలో ఖాయంగా కనిపిస్తుందని ఇప్పటికే రాజకీయ విశ్లేషణలు ఊపందుకున్నాయి. ఎమ్మెల్యేతో భేటి అయిన వారిలో రెవిన్యూ, మున్సిపల్, పీడబ్లుడీ శాఖల అధికారులు ఉన్నారు.

## గోసంరక్షణ ఆశ్రమ నిర్మాణం గోడ ప్రతులను ఆవిష్కరించిన జీవి

**వినుకొండ మేజర్ న్యూస్** అతి పురాతనమైన కొండమెట్ల వద్ద వేంచేసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం విశ్వమాత గోసంరక్షణ ఆశ్రమ నిర్మాణం గోడ ప్రతులను స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా ఆవిష్కరించారు వారు మాట్లాడుతూ నిత్య అన్నదానం చేస్తున్న ఆలయ కార్యనిర్వాహక నిత్య అన్నదాన సేవకులు జాజులమాల్యాద్రి ప్రత్యేకంగా అభినందించారు సమాజం పట్ల బాధ్యత కలిగిన కార్యక్రమాలను ఆలయం ఆశ్రమ నందు ఏర్పాటు చేస్తున్న సేవకులను ముప్పాళ్ళ జ్ఞానేశ్వర్ రావు అభినందించారు సీనియర్ న్యాయవాది పొట్లూరి సైదారావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక లైబ్రరీ . గోసాల. ఆధ్యాత్మిక ప్రవచనాలు సత్సంగాలు లక్ష్మీనరసింహస్వామి కళావేదిక శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ధ్యాన మందిరం ఈ ఆశ్రమ నందు



ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలియజేశారు. కౌన్సిలర్ పివి సురేష్ బాబు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా అన్నదానం చేయడం సామాన్యమైన విషయం కాదు అటువంటి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో చేస్తున్నటువంటి భక్త బృందం అందరికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జాజుల మాల్యాద్రి ప్రభుత్వ మాట్లాడుతూ ఉగాది పండుగ సందర్భంగా 30వ తేదీన ఈ కార్యక్రమాలన్నీ కూడా శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాము అని ఆయన అన్నారు కార్యక్రమంలో ఏజీపీ ముప్పాల జ్ఞానేశ్వర్ రావు పొట్లూరి సైదారావు పివి సురేష్ బాబు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రమణారావు కృష్ణవేణి రామా వెంకటేశ్వర్లు వై నాగలక్ష్మి గడ్డం బ్రమరాంబ పిచ్చయ్య భక్త బృందం పాల్గొన్నారు.

# నేటి నుండి తెనాలిలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు

- ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహణ



**తెనాలి, మేజర్ న్యూస్**

ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డులో జాతీయ స్థాయి ఎడ్ల ప్రదర్శనలు శనివారం నుండి ప్రారంభం కానున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు ఎడ్ల ప్రదర్శ వివరాలను వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభించి పోటీలు వచ్చే నెల 4 వ తేదీ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ జన్మదినం రోజున ముగుస్తాయని తెలిపారు. అత్యంత వైభవోపేతంగా జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బండలాగుడు బలప్రదర్శన కార్యక్రమములు, రెండు పళ్ళ విభాగము, నాలుగు పళ్ళ విభాగము, ఆరు పళ్ళ విభాగము, న్యూ క్యాటగిరి విభాగము, సబ్ జూనియర్స్ విభాగము, జూనియర్స్ విభాగము మరియు సీనియర్స్ విభాగాలలో అత్యంత ఘనంగా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణం తెనాలి పట్టణంలో మునుపెన్నడు లేని విధంగా జరుగుతాయని పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ చెప్పారు. రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ మాట్లాడుతూ ఈపోటీలలో పాల్గొనుటకు అనేక సంఖ్యలో ఒంగోలుజాతి పశుపోషకులు మరియు ఒంగోలుజాతి అభిమానులు, ఒంగోలు జాతి ప్రేమికులు, రైతు సోదరులు మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు మహిళా సోదరిమణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో అక్కిశెట్టి వేంకటేశ్వర రావు,మల్లవరపు విజయ్, ఆంజనేయులు, ఫణిదపు దుర్గ, దొప్పలపూడి శ్యామ్, ముళ్ళపూడి వెంకట్, తవ్వా ప్రసాద్, వై సాంబశివరావు, కావేటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ యంగ్ ఎంట్రప్రెన్యూర్ అవార్డు గ్రహీత మహేష్




**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**

భారతదేశంలోని ప్రతి రాష్ట్రం నుండి వివిధ రంగాల్లో ప్రతిభను ప్రదర్శించిన వ్యాపారవేత్తలకు పురస్కారాలు అందజేశారు. ఈ అవార్డ్సులో ఆంధ్రప్రదేశ్ నుంచి 'యంగ్ ఎంట్రప్రెన్యూర్ అవార్డు' గెలుచుకున్న ఘనతను డార్క్ ఈవెంట్స్ వ్యవస్థాపకుడు మహేష్ అందుకున్నారు.ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగంలో వినూత్నమైన ఆలోచనలతో, వెడ్డింగ్ ప్లానింగ్, కార్పొరేట్ ఈవెంట్స్, సెలబ్రిటీ ఈవెంట్స్, కార్నివల్ షోస్, గ్రాండ్ డెకార్ ప్లానింగ్ వంటి విభాగాల్లో మహేష్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆధునికత, సృజనాత్మకత, నూతన ధోరణుల్ని అనుసరిస్తూ, తన కస్టమర్లకు విభిన్నమైన అనుభూతిని అందించే విధంగా డార్క్ ఈవెంట్స్‌ను అభివృద్ధి చేశారు. ఈ అవార్డు తన కృషికి, నైపుణ్యానికి, విశ్వాసానికి గుర్తింపుగా భావిస్తున్న మహేష్, "ఇది నా ప్రయాణంలో ఒక కీలక మైలురాయి. భవిష్యత్తులో మరింత క్రియేటివ్,ప్రత్యేకమైన ఈవెంట్స్‌ను ప్రణాళిక బద్ధంగా అందించడానికి ఈ గౌరవం నాకు మరింత ప్రేరణనిస్తుంది" అని తెలిపారు.

# సాగునీరు ఇచ్చి ఎండిపోతున్న పంటలను కాపాడాలి

రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎన్.ఎస్.పి ఎస్.ఇ కార్యాలయం వద్ద రైతుల నిరసన...

**నర్సాపేట మేజర్ న్యూస్:**

అధికారుల సమన్వయ లోపం-అన్నదాతలకు శాపం.. పెట్టుబడులు రావాలంటే సాగునీరు ఇవ్వాల్సిందే... పంటలకు ప్రాణాధారమైన సాగునీరు సగంలో ఆపేస్తే రైతులకు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఇప్పటికే ఆశించిన మేర దిగుబడులు రాక, మద్దతు ధరలు లేక రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్న నేపథ్యంలో ఏప్రిల్ నెలాఖరు వరకు సాగునీరు ఇవ్వాల్సిందేనని ఏపి రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నరసరావుపేట పట్టణం బీసి కాలనీ లోని ఎన్ఎస్.పి ఎస్ఇ కార్యాలయం వద్ద మిర్చి, వరి ,మొక్కజొన్న సాగు చేపట్టిన రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ఎస్ఇ పి.కృష్ణమోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని చెప్పే పాలకులు రబీలో సాగు చేసిన పంటలు చేతికి అందాలంటే కచ్చితంగా ఏప్రిల్ నెలాఖరు వరకు సాగునీరు ఇవ్వాల్సిందే అన్నారు. రానున్న నెల రోజుల కాలం లోనే పంటల పై ఆధారపడిన రైతులు భవిష్యత్తు ఉందన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కక రైతాంగం తీవ్ర అందోళన లో ఉంటే సక్రమంగా సాగు నీరు ఇవ్వలేని దయనీయ స్థితిలో ప్రభుత్వాలు ఉండటం సిగ్గుచేటన్నారు. కనీసం పెట్టుబడులు చేతికి రావాలంటే వచ్చే నెల చివరి వరకు సాగునీరు ఇవ్వాల్సిందేనన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయం అందజేస్తామని రైతులను మోసం చేసిన ప్రభుత్వం సక్రమంగా సాగునీరవ్వకుండా మరోసారి మోసానికి పాల్పడుతుందని ఎద్దేవా చేశారు. సాగుకు సక్రమంగా నీరు ఇవ్వకపోతే రానున్న రోజుల్లో రైతులు సాగు చేసేందుకు ముందుకు రావడానికి భయపడతారన్నారు. ప్రభుత్వం మేనమేషాలు లెక్కించకుండా సాగునీరు ఇస్తామని ప్రకటించాలన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం డెడ్ స్టోరేజ్ లో ఉన్నప్పటికీ మోటార్ల ద్వారా నీటిని తోడి వారబందీ



అమలు చేయకుండానే సాగునీరు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రస్తుతం డెడ్ స్టోరేజి కంటే అదనంగా నీటి లభ్యత ఉందన్నారు. రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు మాట్లాడుతూ అధికారుల వద్ద రైతులు పండించిన పంటల ప్రణాళికలు లేకపోవడం. దుర్మార్గమ న్నారు. ఏ మండలంలో ఏఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు చేశారో గుర్తించి అవసరం మేరకు నీటిని విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ శాఖల సమన్వయ లోపంతో సాగునీరు ఇవ్వలేకపోతు న్నారని కొన్ని ప్రాంతాలలో సాగునీరు వృధాగా పోతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఏప్రిల్ చివరి వరకు సాగునీరు ఇవ్వాల్సిందేనని లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ, ఆయా సంఘాల నాయకులు జి.పిచ్చారావు, ఆవుల ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, బి.నాగేశ్వరరావు ఈవూరి అప్పిరెడ్డి,కంచర్ల నాగేశ్వరరావు, తిమ్మిశెట్టి హనుమంతరావు, రావెళ్ల వెంకటేశ్వర్లు, కంచర్ల వెంకట కోటయ్య, నాగేశ్వరరావు ,ఏడుకొండలు క్రోసూరు, సత్తెనపల్లి, ముప్పాళ్ళ ,నరసరావుపేట మండలాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువకుడిని కాపాడిన పోలీసులు

- విధుల్లో ఉన్న లేకపోయిన ప్రజల రక్షణే ముఖ్యం
- ప్రాణాలు కాపాడిన మంగళగిరి పోలీసులను సన్మానించిన మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరిలో విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్ళే క్రమంలో హెడ్ కానిస్టేబుల్ శేఖర్, కానిస్టేబుల్ సాగర్ గుంటూరు పట్టణ పరిదిలోని గడ్డిపాడు రైల్వే గేట్ దగ్గర గురువారం అర్ధరాత్రి బిటెక్ విద్యార్థి ఫణితపు వెంకట రుషిని కాపాడారు. చీరాలకు చెందిన యువకుడిని వారి బంధువులు కు అప్పగించారు. విషయం తెలుసుకున్న మంగళగిరి రూరల్ సిఐ శ్రీనివాస రావు తన కార్యలయంలో వారు చేసిన సేవలకు మెచ్చుకుని వారికి శాలువా కప్పి, పూల మాలతో సత్కరించారు. ఇలాంటి పోలీస్ సేవలు మరింత తన మనోధైర్యంతో మరింత ఉత్తేజాన్ని నింపాయని ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు సంతోషం వ్యక్తం చేశారు.

# నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటుపై స్టేక్ హెూల్డర్స్ సుముఖత

- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటుపై స్టేక్ హెూల్డర్స్ సూచనలు, సలహాలు కోరుతూ శనివారం సాయంత్రం 4 గంటలకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేశామని, నగరంలోని స్టేక్ హెూల్డర్స్ సమావేశంకు హాజరై ఫుడ్ జోన్ ఏర్పాటుపై తమ సూచనలు అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటుకై ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి బ్రాడిపేట, అరండల్ పేట 4వ లైన్లు, పిచ్చుకల గుంట ప్రాంతాల్లో పరిశీలించామని, వాటిలో ఒక ప్రాంతంలో నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సదరు ఫుడ్ జోన్స్ లో పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు, ఎంపిక కాబడిన ప్రాంతాలు, ఇతర ఏర్పాట్ల పై స్టేక్ హెూల్డర్స్ సూచనలు అందించడానికి శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, స్టేక్ హెూల్డర్స్ సమావేశంకు హాజరై తమ అభిప్రాయలు తెలియచేయాలని కోరుతున్నామన్నారు.

# ప్రత్తిపాడు ఎంపిడిఓకు పీఎం మోడీ చిత్ర పటం అందజేత : జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు

గుంటూరు మేజర్ న్యూస్ :

ప్రత్తిపాడు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారిణి కె.శివపార్వతి ని బిజెపి మండల అధ్యక్షుడు కె. దత్త ప్రసాద్ సాగర్ అధ్యక్షతన గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వైవి సుబ్బారావు, బిజెపి సీనియర్ నాయకులు కొత్తూరి వెంకట సుబ్బారావు, మండల నాయకులు ఆలపాటి శివ నారాయణ, కాజా సాంబి రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు తణుకు వసంతకుమారి తదితరులు కలసి మోదీ చిత్రపటాన్ని ఎంపీ డి ఓ కార్యాలయానికి బహుకరించడం జరిగినది.జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మండలంలో కూటమి ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సారధ్యంలో నిర్వహిస్తున్నటువంటి వివిధ రకాల అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు.ఎంపీడీవో పనితీరును కూడా మెచ్చుకోవడం జరిగింది.



## అదనపు విద్యుత్ చార్జీలు రద్దు చేయాలి



**తెనాలి, మేజర్ న్యూస్**

అన్ని రకాల అదనపు విద్యుత్ చార్జీలు రద్దు చేయాలి డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో తెనాలిలోని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిపిఎం నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలోవిద్యుత్ చార్జీలపై నాయకులు ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. అన్నిరకాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చార్జీల భారం భరించలేక దిక్కుతోచని పరిస్థితిలోవున్నారని అన్నారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకో లేనందుకు కనీసం పశ్చాతాపం కూడా వ్యక్తపర్చుట లేదని ఆవేదన వెళ్లిబుచ్చారు. ఇప్పటికయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి డిస్కాంలకు సబ్సిడీ ఇచ్చి వినియోగదారుల పై ట్రూ, అప్‌చార్జీలను సర్చార్జీలనురద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయపంపు సెట్లకు మీటర్లు అవసరమా అని ప్రశ్నించారు. గతంలో మంత్రులు లోకేష్, పయ్యావుల కేశవ ప్రకటనలను గుర్తుచేసారు. ఈ విధంగా మాటమారిస్తే రైతులు ఏ మవ్వాలని ప్రశ్నించారు.సీఐటీయూ నాయకులు హుస్సేన్,వలి మాట్లాడుతూ విద్యుత్ చార్జీల భారంవలనపరిశ్రమలు మూత పడి కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీలు ఇలానే పెంచి అధికారం పోగొట్టుకున్న విషయంమర్చి పోవద్దని పాలకులను హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి వి చిరంజీవి కి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రంలో వెంకట సుబ్బయ్య, రవికుమార్, శ్రీనివాసరావు, మురళీకృష్ణారెడ్డి, పవన్, తేజారెడ్డి, కుర్రావెంకటరమణ, ప్రసాద్. అంజయ్య, లక్ష్మీనారాయణ శెట్టీ ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎంలో జాతీయ పర్యావరణ పరిరక్షణ ప్రదర్శన'

### - ఎగ్జిబిట్స్ తో ఆకట్టుకున్న వివిధ యూనివర్సిటీల విద్యార్థులు

మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి మండలం నీరుకొండ ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం జాతీయ పర్యావరణ పరిరక్షణ ప్రదర్శన జరిగింది. దేశ వ్యాప్తంగా ఉన్న 58 యూనివర్సిటీలకు చెందిన 208 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎన్విరాన్మెంట్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పర్యావరణ పరిరక్షణ ఎగ్జిబిషన్ ను యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఎన్విరాన్మెంట్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రంగభాష్యం ప్రద ర్శన ప్రాముఖ్యత, లక్ష్యాన్ని వివరించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన రెండో ఎగ్జిబిషన్కు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం పర్యావరణం పట్ల వారికున్న ఆసక్తిని తెలియజేస్తుందన్నారు.



**వివిధ రాష్ట్రాల నుంచి 58 ఎగ్జిబిట్స్**

ఈ జాతీయ పర్యావరణ ప్రదర్శనకు వివిధ రాష్ట్రాల నుంచి 38 ఎగ్జిబిట్స్ విద్యార్థులు హాజరయ్యారు. కేరళ, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన అగ్రికల్చర్ యూనివర్సిటీ, సింఘానియా యూనివర్సిటీ (రాజస్థాన్), గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఒడిషా), ఇందిరాగాంధీ యూని వర్సిటీ (ఒడిషా) ఎస్ఆర్ యూని వర్సిటీ (వరంగల్), విజ్ఞాన్ వర్సిటీ (ఏపీ), సవితా యూని వర్సిటీ (చెన్నై) తదితర యూని వర్సిటీలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ఎంత గానో ఆకట్టుకున్నాయి. పర్యావ రణ పరిరక్షణ ప్రేరణతో కూడిన ఎగ్జిబిట్స్ ను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. పర్యావరణ స్థిరత్వానికి సంబందించిన అంశా లతో తయారు చేసిన ఎగ్జిబిట్స్ విశేషాలను విద్యార్థులు వివరించారు. రాబోయే తరాలకు ఆరోగ్యకర సమాజాన్ని అందించాలన్న ఉద్దేశాన్ని ఎగ్జిబిట్స్ ద్వారా విద్యార్థులు ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలుగా ఎంపికైన మొదటి మూడు ఎగ్జిన్టిట్స్‌కు నిర్వాహకులు నగదు బహుమతులను అందజేశారు. డెహ్రాడూన్కు చెందిన డూన్ గ్లోబల్ యూనివర్సిటీకి ప్రథమ బహుమతికింద రూ. 20 వేలు, విజ్ఞాన్ యూనివర్సిటీకి ద్వితీయ బహుమతి కింద రూ.15 వేలు, ఎస్ఆర్ యూనివర్సిటీ (వరంగల్)కు తృతీయ బహుమతి కింద రూ.10 వేల నగదును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ సీవీ టామ్, డాక్టర్ షోజి, డాక్టర్ శుభశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ సబ్ స్టేషన్ వద్ద ధర్నా

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**




విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సర్దుబాటు చార్జీలను ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని ,స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని నిలిపివేయాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుగ్గిరాల సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నాలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి. బాలరాజు, వై. స్టాలిన్ పాల్గొని మాట్లాడుతూ 22 ,23 సంవత్సరాల్లో వాడుకున్న విద్యుత్తును సర్దుబాటు చార్జీల పేరుతో ట్రూ అప్ చార్జీలు పేరుతో పేద ప్రజలపై భారాలు మోపుతున్నారని వాటిని రద్దు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ డిస్కములు 7.వేల మెగావాట్ల విద్యుత్తు కొనుగోలు చేయడానికి అప్పటి ప్రభుత్వం 1750 కోట్లు లంచం తీసుకుందని విద్యుత్ యూనిట్ రూపాయి 90 పైసలు ఉండగా ,రెండు 49 పైసలకు కొనుగోలు చేసిందని గగ్గోలు పెట్టిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతిని బహిర్గతం చేస్తామని చెప్పి నేటి వరకు ఏమి చేయలేకపో యిందని ఎద్దేవా చేశారు. తిరిగి పాత ప్రభుత్వ విధి విధానాలు అదేవిధంగా అమలు చేసిందని, ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తుందని అంటున్నారు.అప్పటి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తుంటే విద్యుత్ ఛార్జీలను పెంచిందని ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బాదుడే బాదుడు చేసిందని విమర్శించారు . అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని, స్మార్ట్ మీటర్లు బిగించమని చెప్పి ఈరోజు కరెంటు చార్జీలను సర్దుబాటు చార్జీలను ట్రూ అప్ చార్జీలను స్మార్ట్ మీటర్లను బిగించే కార్యక్రమాలను చేపట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వై. ప్రేమేశ్వరరావు ,ఎం. నాగమల్లేశ్వరరావు ,బి .అమ్మిరెడ్డి ,ఎన్ .సుబ్బారావు ,ఎస్ .ఆంజనేయులు, ఏ. శేషగిరిరావు ,ఎంఎస్ పాదం ,వై. శివ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు భారం మోపటం దుర్మార్గం




**తెనాలి, (కొల్లిపర) మేజర్ న్యూస్**

విద్యుత్ బిల్లుల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం బిల్లులు భారం మోపటం దుర్మార్గం అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మూలక శివ సాంబిరెడ్డి తెలిపారు శుక్రవారం కొల్లిపర అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం సిఐటియు సంఘాలు కరెంటు బిల్లులు పెంపును నిరసిస్తూ కార్యక్రమం చేశాయి. విద్యుత్ చార్జీలను తగ్గించాలి సర్చార్జీలు భారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని ఆయన డిమాండ్ చేశారు . ఇప్పటికే షాపులకి స్మార్ట్ మీటర్లు బిగించటంతో గతం కంటే రెట్టింపు బిల్లులు వస్తున్నాయని షాపు యజమానులు లబోదిబోమంటున్నారు వ్యవసాయానికి ఇండ్లకు స్మార్ట్ మీటర్లు బిగించే పద్ధతినే విడనాడాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోట చంద్రశేఖర రావు బత్తుల సుబ్బారావు ఎం రమేష్ ఏ పూర్ణచంద్రరావు పి ఏసు పాదం కె పిచ్చయ్య ఎం మరియమ్మ జి దేనమ్మ ఎస్ వెంకటేశ్వర్లు కే సీతమ్మ తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయప్రదం చేయాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ పిలుపు

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు క్యాంపు ఆఫీసు నుంచి శుక్రవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 29న శనివారం టీడీపీ 43వ ఆవిర్భావం సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో టీడీపీ జెండా ఎగరవేసి, ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించాలని కోరారు.

## నేడు కెఎల్ యులో జాతీయ స్థాయి ఈత పోటీలు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో శనివారం జాతీయ స్థాయి ఈత పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వర్శిటీలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ ఫూల్ లో ఈత పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న వివిద ఇంజనీరింగ్ కళాశాలలు, యూనివర్శిటీల నుండి విద్యార్ధినీ, విద్యార్దులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని అన్నారు. వంద మీటర్ల దూరం 100మీ ఫ్రీస్టైల్ , బ్యాక్‌స్ట్రోక్ , బ్రెస్ట్‌స్ట్రోక్ , బట్టర్ ఫ్లై స్ట్రోక్ వంటి నాలుగు రకాల ఈత పోటీలతో పాటు ఫ్రీస్టైల్ రిలే నాలుగు వందల మీటర్ల దూరం ఒక రకం ఈత పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రథమ బహుమతి ఐదువేల రూపాయలు, ద్వితీయ బహుమతి మూడువేల రూపాయలు, తృతీయ బహుమతి రెండువేల రూపాయల నగదు బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఉదయం 8:30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసార ధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, విద్యార్ది సంక్షేమ విబాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనాం భూముల సమస్యల పరిష్కారానికి కృషి



**నూజెండ్ల మేజర్ న్యూస్:**

వి.అప్పాపురం గ్రామంలో ఇనాం భూముల సమస్యల పరిష్కారానికి శుక్రవారం ఫార్మ్ 5 నోటిఫికేషన్ తాసిల్దార్ జి రమేష్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ వి అప్పాపురం భూములను సర్వే చేయడం పూర్తి అయిందని, రైతులకు పట్టాలిచ్చేందుకు వారి వద్దనున్న భూమి పత్రాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. శుక్రవారం నుండి 15 రోజుల్లోగా ఫారం 5 నోటిఫికేషన్ వివరాలను వి.అప్పాపురం గ్రామంలో ఇనామ్ భూములు వున్నా వారు వి. అప్పాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం లొ పరిశీలించుకొని అభ్యత్రాలు ఉంటే నూజండ్ల తహసీల్దార్ కార్యాలయంలో తెలియజేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ నాసర్ సాహెబ్, పంచాయతీ కార్యదర్శులు ఎస్కే. జానీ బాషా, టి. శివ కోటేశ్వరరావు గ్రామ సర్వే సహాయకురాలు వి. ప్రియాంక గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పి4 కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నాం

## - మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

**గుంటూరు మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా పేదల సంక్షేమం కోసం తలపెట్టిన పి4 కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రజా సంఘాల నాయకులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగ లక్ష్మిని కలిసి పలు అంశాలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టే అన్ని రకాల చర్యల్లో తాము పాలుపంచుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక మెరుగుపరిచే దిశగా తీసుకునే అన్ని అన్ని కార్యక్రమాల్లో దళిత, బహుజన,మైనార్టీలను భాగస్వాములు చేయాలని ఆయన కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించి పురాణాలతో సహా సర్వస్వం త్యాగం చేసిన ఉద్యమ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు నాయకులు, కార్యకర్తలకు పి4 లో భాగంగా



ఉపాధి అవకాశాలు చూపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రధాన స్రవంతి అంతేకాకుండా ప్రధాన స్రవంతి సేవా రంగాల్లో వారికి అవకాశం కల్పించాలని సూచించారు. గత జగన్ ప్రభుత్వం పంపిణీ చేసిన నాసిరకం మద్యం తాగి రోగాల పాలైన బాధితులందరికీ ప్రభుత్వం ఉచిత చికిత్స అందించాల న్నారు. గుంటూరులో క్రైస్తవ సోదరులకు స్మశాన లేక వాళ్ళు ఇబ్బందులు పడుతున్నారని దానిని ఏర్పాటు చేసే దిశగా జిల్లా యంత్రాంగం దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, గంగోలు శామ్యూల్ ఈరి రాజశేఖర్, డి.సురేష్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట ఏఎంసీ చైర్మన్‌గా పూనాటి ఖరారు

## ఎంపీ, ఎమ్మెల్యే, జనసేన ఇంఛార్జికి కృతజ్ఞతలు



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

నామినేటెడ్ పదవుల ఎంపికలో కూటమి ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 47 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు మొత్తంగా సభ్యులతో కలిపి 705 పదవులకు అభ్యర్థుల పేర్లు ఖరారు చేశారు. అందులో భాగంగానే నరసరావుపేట ఏఎంసీ చైర్మన్‌గా పూనాటి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఆయన స్వగ్రామం నరసరావుపేట మండలం పమిడిపాడు. వీరి కుటుంబం టీడీపీ ఆవిర్భావం నుంచి కొనసాగుతోంది. ఆయన తండ్రి పూనాటి రామదాసు 1960-80లో గ్రామ సర్పంచిగా సేవలందించారు. గతేడాది విజయవాడ వరద బాధితులకు సహాయం కోసం 103 ఏళ్ల వయసులో గ్రామంలో తిరిగి సుమారు రూ.5 లక్షల విరాళాలు సేకరించారు. వాటిని ఆయనే స్వయంగా సీఎం చంద్రబాబును కలిసి అందజేశారు. రామదాసు వారసత్వం పునికి పుచ్చుకున్న శ్రీనివాసరావు టీడీపీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన పనితీరు మెచ్చిన స్థానిక నాయకత్వం 2010-15 వరకు నరసరావుపేట మండలం టీడీపీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఆ సమయంలో పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి, తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చు కున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మీడియాతో మాట్లాడుతూ... ఏఎంసీ చైర్మన్ పదవికి తన పేరును సిఫార్సు చేసిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జనసేన ఇంఛార్జి సయ్యద్ జిలానీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. మిఠాయిలు పంచి, బాణసంచా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.

# పక్షుల సేవలోనే ఉంది రైతుకు ఆనందం



పెదకాకాని, మేజర్ న్యూస్:-మానవ సేవ కన్నా జీవకారుణ్య సేవమేలను కున్నాడో ఏమో...! గత ఏడేళ్లుగా నిత్యం పక్షులకు ఆహారం అందించడం అలవాటుగా చేసుకున్నాడు ఒక రైతు. ఆయన ఎవరో కాదు మన పెదకాకాని గ్రామానికి చెందిన రైతు వుయ్యూరు జగన్మోహన్ రావు. గత కొన్నేళ్ల నుంచి పక్షులకు నిత్యం తన పొలం వద్ద రకరకాల పక్షులకు ఆహార పదార్థాలు తీసుకువెళ్లి వాటికి అందిస్తున్నాడు. ఆ నోరులేని పక్షుల సేవలో తరిస్తున్న రైతు జగన్మోహన్ రావు చేస్తున్న సేవా దృక్పథాన్ని తోటి రైతులు పొలంలో పనిచేసే కూలీలు చూసి మెచ్చుకుంటున్నారు. స్వార్థం నిండిన ఈ లోకంలో పక్షుల సేవలోనే ఉంది రైతుకు ఆనందం అని,సాటి మను షుల కన్నా ఈ నోరులేని పక్షులే నయమని నమ్మి ఇలా పక్షుల సేవలో కాలం గడుపుతున్నాను అంటున్నాడు జగన్మోహనరావు. మరి ఈ రైతును ఆదర్శంగా తీసుకుంటే పశు పక్షాదులు ప్రకృతిలో మరింతగా విస్తరించే అవకాశం ఉంది.

# పిడుగురాళ్లలో ఐక్యమైన ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే.నూతన కమిటీ ఎన్నిక

పిడుగురాళ్ల, మేజర్ న్యూస్: పిడుగురాళ్ల,పట్టణ ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే. కమిటీ సమావేశం శుక్రవారం ఉదయం బంగ్లాలో జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులు సమిష్టిగా కలిసి నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండు గ్రూపులుగా ఉన్న ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే. గతంలో రెండు యూనియన్లు కలసి ఇక నుంచి ఒకే కమిటీగా ఏర్పాటై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు గుదె నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ నూతన అధ్యక్షులుగా గుత్తాపేరయ్య నూతన యూనియన్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు పేరయ్య మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్న యూనియన్ నాయకులకు, కమిటీ సభ్యులకు, ధన్యవాదాలు తెలుపుతూ యూనియన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి షేక్ రంజాన్ వలి, కోశాధికారి సూరపు మణికంఠ, ఉపాధ్యక్షులు దామిశెట్టి నవీన్ కుమార్,



చిందుకూరి నాగేంద్రరావు, సహాయ కార్యదర్శిగా యరగాని ఏసుబాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వల్లెం మల్లిఖార్జునరెడ్డి, గౌరవాధ్యక్షులు రామిశెట్టి మధుసూదనరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి రమేశ్ బాబు, ఐ.జే.యు.మాజీ సభ్యులు మల్లెంశెట్టి లక్ష్మణరావు, సీనియర్ జర్నలిస్టులు కొమ్మా మహేష్, జి నెమిలిరెడ్డి, డి రామారావు, షేక్ బాషా, సైదా చారి,సయ్యద్ ఆరిఫ్, ఎం రవీంద్ర, సి.హెచ్.రాజేంద్ర ప్రసాద్, కరిముల్ల , పఠాన్ సైదా, వడ్లమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పురస్కారాలే ప్రోత్సాహకాలు

## - కస్టమ్స్,సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి




**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్ :**

మూడు దశాబ్దాలుగా విశిష్ట వ్యక్తులకు, కళాకారులకు పురస్కారాలు అందచేస్తున్న గుంటూరులోని ప్రముఖ సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఇ.వి.వి.యువ కళావాహిని ఈ యేడాది విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పురస్కారాన్ని కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి (ఐ.అర్.ఎస్) కి అందచేసారు. శుక్రవారం బ్రాడిపేట లోని ఒక హెూటల్లో జరిగిన కార్యక్రమంలో కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కమిషనర్ నరసింహారెడ్డి ని ఉగాది విశిష్ట సేవా పురస్కారం తో సత్కరించారు. ఈ ఉగాది ఉషస్సులు నింపాలని, సత్ఫలితాలు ఇవ్వాలని కమిషనర్ ఆకాక్షించారు.ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కమిషనర్ నరసింహారెడ్డి ఉద్యోగ విధులతో పాటు, సామాజిక సేవకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు, అవయవదాన అంగీకార పత్రాల సేకరణ, వరద బాధితులను ఆదుకొనుట, స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణ వంటి సేవా కార్యక్రమాలను కమిషనర్ నిర్వహించటం జి.ఎస్.టి శాఖకు గర్వ కారణమన్నారు. నిష్ణాతులైన, ప్రతిభ కలిగిన అధికారులను సత్కరించి, గౌరవించుకోవడం ఆనాది గా వస్తున్న తెలుగు సంప్రదాయమన్నారు. అందుకు జి.ఎస్.టి కమిషనర్ అన్ని విధాలుగా అర్హులన్నారు.వెచ్చా కృష్ణమూర్తి మాట్లాడుతూ..ఉద్యోగ రంగంలో చూపిన అసాధారణ ప్రతిభ, సామాజిక సేవా రంగాలలో చేసిన కృషికి గుర్తింపుగా కమిషనర్ నరసింహారెడ్డికి తెలుగు ఉగాది పురస్కారాన్ని అందచేస్తున్నామన్నారు. సేవ, సంస్కారం, క్రమశిక్షణ, నిజాయితీ తో వ్యవహరించే అధికారులకు ప్రేరణ ఇవ్వడమే ఉగాది పురస్కార లక్ష్యమన్నారు. భవిష్యత్ లో ప్రభుత్వ కీర్తిని ఇమిడింపచేసాలా కమిషనర్ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, సామాజిక రంగాలలో కమిషనర్ చేసిన సేవలను సన్మాన పత్రం లో నిర్వాహకులు విశదీకరించారు. ఇది సమర్ధత కు, ప్రతిభ కు ఇచ్చిన ప్రశంస గా వారు పేర్కొన్నారు. తొలుత వేద పండితుల సమక్షంలో కమిషనర్ కు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కళావాహిని సభ్యులు టి. ఎల్.వి ఆంజనేయులు, ఉటుకూరు సుబ్బారావు, షరాబు కృష్ణ, ఏల్చూరి సత్యనారాయణ, చిట్టిప్రోలు రఘు, పి.కిరణ్, గార్లపాటి సత్యనారాయణ జి.ఎస్.టి అధికారులు మధుసూదనరెడ్డి, లక్ష్మీనారాయణ, వి.వెంకటేశ్వరరావు, ఎం. నాగరాజు, రవి కుమార్ చీదేళ్ళ ఈశ్వరరావు, గాదె శ్రీనివాసరెడ్డి, చిట్టే వెంకటేశ్వర రావు, కాకర్ల, పూర్ణసాయి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల బిగింపు ఉపసంహరించుకోవాలి: సిపిఎం



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ అదనపు భారాలను తగ్గించాలని స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే ఉపసంహరించు కోవాలని కోరుతూ మాచర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సిపిఎం మాచర్ల కమిటీ తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు వినతిపత్రంఅందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి బండ్ల.మహేష్, నాయకులు వై.సురేష్, కె. వెంకటరత్నం, ఎం.శోభన్ కుమార్, వి.వెంకట్రావు, ఎస్.రాజు, జ్యోతిష్ కుమార్, రాఘవేంద్ర, బత్తుల. శీను, తదితరులు పాల్గొన్నారు.

# జీఎంసీ కమిషనర్ ను కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు



గుంటూరు మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతి రావు గుంటూరు నగర పాలం సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంను అందించి, వారిని సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నగర కమీషనర్ పులి శ్రీనివాసులను కలిసి నగర సమస్యలపై ఒక వినతి పత్రం అందించారు. వారిలో బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, నేరెళ్ల మాధవరావు, బిజెపి పార్లమెంట్ చంద్రశేఖర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు వై.వి.సుబ్బారావు, చరకా కుమార్ గౌడ్, సురేష్ జైన్, బజరంగ్ రామకృష్ణ మందడపు సురేష్, నాగేశ్వరరావు, మద్రివాడ శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వీరమ్మ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నరేంద్ర



పెదకాకాని మేజర్ న్యూస్ :- పెదకాకాని గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ ఆర్.ఎం.పి వుప్పాల శివాజీ తల్లి వీరమ్మ(81) అనారోగ్య కారణంతో గురువారం మర ణించారు. విషయం తెలుసు కున్న పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎస్ బాల బ్రహ్మచారికి ఫిజియోథెరపీ,ఆయుర్వేద వైద్య జాతీయ పురస్కారం




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్**

పద్మభూషణ్ గుఱ్ఱం జాషువ స్మారక కళాపరిశాత్ ఆధ్వర్య ములో ఠాగూర్ లైబ్రరీ విజయవాడలో జాతీయ ఉగాది పురస్కారాల కార్యక్రమము జరిగినది. జాతీయ ఉగాది పురస్కారాల కార్యక్రమంలో డాక్టర్ ఎస్ బాల బ్రహ్మాచారికి ఫిజియోథెరపీ, ఆయుర్వేద వైద్య జాతీయ పురస్కారం తో సత్కరించారు. ఈ సందర్భముగా పద్మ భూషణ్ గుఱ్ఱం జాషువా స్మారక కళా పరిశాత్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు. డాక్టర్ పెద్దింటి యోహాను మాట్లాడుతూ అనేక మంది పేదలకు మొండి దీర్ఘ కాలిక వ్యాధులకు ఫిజియోథెరపీ, ఆయుర్వేద వైద్య విధానముతో నయం చేశా రని. తెలియ చేసారు. ఈ సందర్భముగా పలు రాష్ట్రాల నుంచి వివిధ రంగా లలో విశిష్ట సేవలు అందించిన ప్రముల లను సన్మానించారు. ఈ జాతీయ పురస్కా రాల వేడుకలలో పలువురికి గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమములో గంగా డాక్టర్ రంగిశెట్టి రమేష్, Dr అల్లడి , శ్రీనివాస రావు, ఆర్టీసీ ప్రేమ కుమార్ డాక్టరు వెంకటరత్నం, డాక్టర్ కటకం రవీంద్రా చారి తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి :జయరామిరెడ్డి



నూజెండ్ల మేజర్ న్యూస్ :సీడాఫ్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ,యువకులకు నైపుణ్య శిక్షణ ద్వారా కల్పిస్తున్న ఉద్యోగావకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు మేడం జయరామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జాబ్ కోఆర్డినేటర్ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఐఐటీ, డిప్లొమా, పాలిటెక్నిక్, పీజీ విద్యార్హతలు కలిగి 18 నుంచి 35 ఏళ్ళ మధ్య వయసున్న అభ్యర్థులు ప్రభుత్వం రూపొందించిన లింక్, క్యూఆర్ కోడ్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులంతాఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని దినాలు పూర్తిచేసిన కుటుంబంలో సబ్యులకు శిక్షణా కాలంలో రూ.300లు వేతనంగా చెల్లిచనున్నట్లు తెలిపారు. వివరాలకు 7288059665 సంప్రదించాలని కోరారు.

## డాక్టర్ వెంకటరమణకు అభినందనల వెల్లువ



ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్ :- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మండూరి వెంకటరమణకు అభినందనలు వెల్లువెత్తాయి.

హైదరాబాదులోని సర్వేజనా సుఖినోభవంతు సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవ వేడుకలలో విశ్వ వసు ఉగాది 2025 పురస్కారం వెంకటరమణ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట రమణను శుక్రవారం వర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సులర్ ఆచార్య కంచర్ల గంగాధర్ రావు సత్కరించారు. ఈ సందర్భంగా గంగాధర్ రావు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని, మరింత సామాజిక సేవ అందించాలని కోరారు. కార్యక్రమంలో సి ఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బబిత తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ నశీర్ అహమ్మద్ కు "కళారత్న" పురస్కారం




పిడుగురాళ్ల మేజర్ న్యూస్:- ప్రముఖ చరిత్రకారులు, బహు గ్రంథ రచయిత, ప్రస్తుతం గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ళ నివాసి సయ్యద్ నశీర్ అహమ్మద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా ప్రకటిస్తున్న "కళారత్న" పురస్కారానికి ఎంపికయ్యారు. ఈమేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక , సంస్కృతి సమితి ముఖ్య కార్య నిర్వహణాధికారి మల్లిఖార్జునరావు నుండి నశీర్ అహమ్మద్ నుండి వర్తమానం అందుకున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో భారతీయ ముస్లిం జన సముదాయాలు నిర్వహించిన పాత్రను వివరిస్తూ గత మూడు దశాబ్దాలుగా కృషి చేస్తున్న నశీర్ తెలుగులో 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి వెలువరించారు. ఈ గ్రంథాలు ఆంగ్లం, ఉర్దూ, హిందీ, తమిళం, కన్నడం, గుజరాతి భాషలలో అనువదిం చబడి వెలువడ్డాయి. చరిత్ర గ్రంథ రచనలో సరిపెట్టుకోకుండా మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగమయ, సాహసోపేత పాత్రను ప్రజలకు, ముఖ్యంగా యువత, విద్యార్థులకు తెలియపర్చుతూ పాలు ప్రచార కార్యక్రమాలను ఆయన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అవిశ్రాంతంగా నిర్వహిస్తున్నారు. చరిత్ర గ్రంథాల రచన, ప్రచురణను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృష్టితో నిర్వహిస్తున్న నశీర్ అహమ్మద్ తన కుటుంబం, మిత్రుల ఆర్థిక సహకారంతో ప్రచురించిన గ్రంథాలను ఎంపిక చేసిన వందలాది గ్రంథాల యాలకు, చరిత్రకారులకు, జర్నలిస్టులకు తమ వదాన్యుల చిరు కానుకగా అందిస్తున్నారు. ఈ విధంగా సుమారు మూడు దశాబ్దాలుగా సయ్యద్ నశీర్ అహమ్మద్ అవిశ్రాంతంగా సాగిస్తున్న కృషికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక "కళారత్న" పురస్కారం ప్రకటించింది. ఈ పురస్కారం క్రింద 50 వేల రూపాయలు నగదు, జ్ఞాపికతో రాష్ట్ర ప్రభుత్వం సయ్యద్ నశీర్ అహమ్మద్ ను మార్చి 30న రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సత్కరించనున్నట్లు తెలిపారు. చరిత్రకారులు సయ్యద్ నజీర్ అహ్మద్ కి అందుకుంటున్నందుకు పల్నాడు జిల్లా మైనారిటీ అధ్యక్షులు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారాలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నేరుగా ఫిర్యాదిదారుల వద్దకే వెళ్ళి అధికారుల స్పందనపై ఆరానాదెండ్ల మండలంలో ఫిర్యాదిదారులను కలిసిన జిల్లా కలెక్టర్ ప్రతి శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్లు అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని ఆదేశాలు జారీజిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చి ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు అధికారుల స్పందన ఎలా ఉందో తెలుసుకునేందుకు నేరుగా ఫిర్యాదిదారులను వారి సొంత గ్రామంలోనే కలిసి మాట్లాడే కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నాదెండ్ల మండలంలో పర్యటించి అప్పాపురం, ఇర్లపాడు గ్రామం నుంచి అందిన ఫిర్యాదులపై అర్జీదారులతో మాట్లాడారు. అప్పాపురం గ్రామ జనాభాను దృష్టిలో ఉంచుకుని నూతన గ్రామ సచివాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ అందిన ఫిర్యాదుపై అర్జీదారుడు మస్తాన్ వలీ తో మాట్లాడారు. ప్రస్తుత గ్రామ సచివాలయం 10 కిమీ దూరంలో ఉండటం, గ్రామ జనాభా 3000 పై చిలుకు ఉండటం వంటి అర్జీదారుడు పేర్కొన్న అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. అనంతరం తన భూమి హద్దులు నిర్ణయించే విషయంపై అధికారులు కొలతలు నిర్వహించకుండా ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఫిర్యాదు చేసిన ఇర్లపాడు వాసి రంగనాథుల బ్రహ్మయ్యతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వెంటనే సర్వే నిర్వహించాలని డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేను ఆదేశించారు. గ్రామంలో మిరప పంటను ఎండబెట్టడం గమనించిన జిల్లా కలెక్టర్.. మంచు, వర్షం కారణంగా మిరపలో తేమ శాతం పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ప్రతి సోమవారం మధ్యాహ్నం అర్జీదారులతో ఫోన్‌లో మాట్లాడి వారికి సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించే కార్యక్రమం నిర్వహిసు_్తన్నారు. దానికి కొనసాగింపుగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మరింత ఫలప్రందంగా నిర్వహించేందుకు అర్జీదారులను నేరుగా కలిసే కార్యక్రమం ప్రారంభించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేస్తే సరైన పరిష్కారం దక్కుతుంది, అవసరమైతే అధికార యంత్రాంగం మొత్తం కదిలివస్తుంది అనే భరోసా ప్రజలకు కల్పిస్తామన్నారు. ఫిర్యాదుల పరిష్కారాలపై క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులతో మాట్లాడారు.

## పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివారణ




తెనాలి, మేజర్ న్యూస్ - పట్టణంలోని నారా చంద్ర బాబు నాయుడు కాలనీలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో జిల్లా మలేరియా ఇంచార్జ్ అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటిని సందర్శించి దోమల పెరుగుదలకు అవకాశం ఉన్న నీటి మూలాలను తొలగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు నిల్వనీటిలో గుడ్లు పెట్టి పెద్ద దోమలుగా మారటానికి కనీసం 8 నుంచి పది రోజులు సమయం పడుతుందని తెలిపారు. ప్రజలు వారానికి కనీసం ఒక్కసారైనా నీటి నిలవలను మార్చుకొనుట ద్వారా దోమ యొక్క గుడ్లు పెద్ద దోమలుగా మారకుండా చేయవచ్చునని అన్నారు. తద్వారా దోమలు తగ్గడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఇంటింటికి వచ్చిన మున్సిపల్ సిబ్బందికి అందించడం ద్వారా పరిసరాల పరిశుభ్రతను కాపాడటంతో పాటు దోమలను నివారించ ్వచ్చునని తెలిపారు. దోమల వలన మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా, బోదకాలు, మెదడువాపువ్యాధి, జికా వైరస్ తదితర వ్యాధులు వ్యాప్తి చెందడానికి అవకాశం ఉంటుందని వీటికి ప్రధాన కారణం నీటి నిలవలేనని తెలిపారు. కార్యక్రమంలో తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, యుఎల్ బి, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ సూపర్వైజర్ దీపాల శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్ సయ్యద్ కరిముల్లా, షేక్ నవీద్, సంకాశరత్ బాబు, ఏఎన్ఎంలు కె.రాజ్యం, సిహెచ్ సునీత,ఆశా కార్యకర్తలు కె.నాగలక్ష్మి, ఏ యశోద తదితరులు పాల్గొన్నారు.

## ఇమామ్, మౌజన్ లకు నూతన వస్త్రాల అందజేత




మంగళగిరి, మేజర్ న్యూస్:

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం లోని మసీదుల ఇమామ్, మౌజన్ లకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కానుకగా ఇచ్చిన నూతన వస్త్రాలను శుక్రవారం కూటమి నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నీలం అంకారావు, ఫిరోజ్ ఖాన్, కర్నాటి శివ సత్య నారాయణ, పాలకాయల శివ నాగేశ్వరరావు, గడదాసు రంగారావు, ఆకుల పానకాల రావు, ఉమ్మలేటి శ్రీనివాసరావు, తోట సురేష్, జనసేన పార్టీ నాయకులు లేళ్ల సాయి నందన్, పావని తదితరులు పాల్గొన్నారు.

## రేపే దేవరంపాడు మత్స్య అవతారం వెంకటేశ్వ స్వామి వారి 05 వారం తిరుణళ్ల

**- అన్ని ఏర్పాట్లు పూర్తి ఈఓ గణపతి సురేష్ వెల్లడి**

రాజుపాలెం, మేజర్ న్యూస్ – పల్నాటి తిరుమల గా పెరుగాంచిన పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం దేవరం పాడు గ్రామ శివారు లోని నేతి వెంకన్న స్వామి తిరుణల్లా ఏటా 04 శనివారలు అలానే ఉగాదితో తిరుణల్లా పూర్తి అవుతుంది. కానీ ఈ సంవత్సరం 2018 తరువాత మరల రేపు వచ్చే శనివారం అనేది 05 వారం అంటే 06 సంవత్సరాల తరువాత రావడం తో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఈఓ గణపతి సురేష్ మాట్లాడుతూ భక్తులను దృష్టిలో ఉంచుకొని చలువ పందిర్లు, మంచి నీరు, లడ్డు ప్రసాధం, క్యూ లైన్లు, పొగల్లు కు మంచినీరు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉగాది పండుగ రోజున స్వామి వారికీ ప్రత్యేక అలాకారం, ప్రత్యేక పూజలు, ఉగాది పండుగ రోజున సాయంత్రం చల్ల శ్రీనివాస్ శర్మ సిద్ధాంతి గారిచే పంచాంగ శ్రావణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ధాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్

**- విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య - విజ్ఞాన్స్‌లో ఘనంగా ఇఫ్తార్**




**చేబ్రోలు, మేజర్ న్యూస్**

ధాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం ఇఫ్తార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు, వడ్లమూడి గ్రామ ముస్లిం సోదరులతో కలిసి విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ వెనుక మానసిక, శారీరక వికాసం వంటి ఎన్నో విశేషాలు కూడా ఉన్నాయన్నారు. నెలవంక దర్శనంతో మొదలై, మళ్లీ నెలవంక దర్శనంతోనే ముగుస్తుందని తెలిపారు. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని తప్పకుండా ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ చదవడం గానీ వినడంగాని చేయాలనే నియమం కూడా ఉందని తెలియజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, వడ్లమూడి గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేళ పేద ముస్లీం మైనార్టీ సోదరుడి నివాసంలో మంత్రి నారా లోకేష్ ఇఫ్తార్ విందు

**▸▸ కుటుంబ బాధ్యత తీసుకుంటానని, ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ▸▸ మంత్రి లోకేష్ రాకతో ఆనందంలో ముస్లీం మైనార్టీ కుటుంబం**





మంగళగిరి మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ వేళ మంగళగిరి బస్టాండ్ సమీపంలోని పేద ముస్లీం మైనార్టీ సోదరుడు షేక్ షహెన్షా నివాసాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా శుక్రవారం సాయంత్రం సందర్శించారు. షహెన్షా కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి లోకేష్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా షహెన్షా నివాసానికి చేరుకున్న మంత్రి లోకేష్ వుధూ(కాళ్లు, చేతులు కడుక్కోవడం) నిర్వహించి ముస్లీంల సంప్రదాయ కుఫీ టోపీ ధరించారు. అనంతరం సదరు ముస్లీం సోదరుడితో పాటు కుటుంబ సభ్యులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

**కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకున్న మంత్రి**

ఇఫ్తార్ విందు సందర్భంగా షహెన్షా నివసిస్తున్న ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను మంత్రి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. షెహెన్షా తల్లిదండ్రులు షేక్ జమాలుద్దీన్, రెహ్మతున్నీసాలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏం పనిచేస్తారని జమాలుద్దీన్ ను మంత్రి ప్రశ్నించగా తాను టైలర్‌నని, 50 ఏళ్లుగా టైలరింగ్ వృత్తి చేసుకుని కుటుంబాన్ని పోషించానని, ఇప్పుడు తన వయసు 70 ఏళ్లు పైబడటంతో ఆరోగ్యం సహకరించక ఇంటి వద్దనే ఉంటున్నాననని బదులిచ్చారు. కూటమి ప్రభుత్వం సకాలంలో అందించే రూ.4వేల వృద్ధాప్య పెన్షన్ తో ఎంతో భరోసా లభిస్తోందని చెప్పారు. పెన్షన్ ఒకటో తేదీనే అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఆదేశించారని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా కూటమి ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ ను రూ.4వేలు అందిస్తోందని మంత్రి చెప్పారు. ఎంతమంది సంతానం అని మంత్రి ప్రశ్నించగా.. తనకు ఆరుగురు కుమార్తెలు, ఒక కుమారుడని బదులిచ్చారు. అందరికీ వివాహాలు పూర్తయి, మన వళ్లు, మనవరాళ్లు ఉన్నారని బదులిచ్చారు. తన నలుగురు కుమార్తెలు మంగళగిరి పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటారని, ఇద్దరు కుమార్తెలు గుంటూరులో నివసిస్తారని బదులిచ్చారు. కుమారుడు షహెన్షా కష్టపడి పనిచేస్తాడని, అతనికి ముగ్గురు కుమార్తెలని బదులిచ్చారు.

జమాలుద్దీన్ మనవళ్లు, మనవరాళ్లను ఏం చదువుతున్నారని మంత్రి వాకబు చేశారు. తాము దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నామని బదులిచ్చారు. ఇష్టమైన సబ్జెక్ట్ ఏంటని ప్రశ్నిచంగా.. ఇంగ్లీష్ అని బదులిచ్చారు. అందరూ గర్వపడేవిధంగా చదవాలని మంత్రి వారిని ప్రోత్సహించారు. పిల్లలను చదివించే ఆర్థిక స్థోమత లేదని జమాలుద్దీన్ బదులివ్వగా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని, పిల్లలను బాగా చదివించాలని, కనీసం 12వ తరగతి వరకు చదివిస్తే.. వృత్తి విద్య శిక్షణ ద్వారా హెల్త్ కేర్, పర్యాటక రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, ఇంటర్ విద్య కరిక్యులమ్ లోనూ అనేక మార్పులు తీసుకువస్తున్నామని చెప్పారు. స్వచ్ఛతలో మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దుతామని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ వాటర్ పనులు మే నెల నుంచి ప్రారంభిస్తామని తెలిపారు.

**ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ**

షహెన్షా నివసిస్తున్న ఇంటిని మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. సెంటు స్థలంలో ఇప్పుడు ఒటున్న రేకుల ఇంటిని తన తండ్రి నిర్మించి ఇచ్చారని, ఇరుకుగా మారడంతో ఇబ్బందులు పడుతున్నామని జమాలుద్దీన్ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ.. కుటుంబ బాధ్యత తాను తీసుకుంటానని, నూతన ఇల్లు నిర్మించి ఇస్తానని, దిగులుపడవద్దని హామీ ఇచ్చారు.. తాను పుట్టిపెరిగింది హైదరాబాద్ లోనని, హలీమ్‌ను ఇష్టంగా తింటామని చెప్పారు. తమ ఇంటిని సందర్శించి.. అనంతరం మంత్రి నారా లోకేష్ షహెన్షా కుటుంబానికి పవిత్ర ఖురాన్ గ్రంథంతో పాటు రంజాన్ బహుమతిని అందజేశారు.


**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



**నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు**

సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | |
| ఎం.ఏడుకొండలు సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 |
| వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 |
| తెళ్ల రవీంద్రబాబు గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032 | | | |

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.